సాక్షి
ఏలూరు

శనివారం ౹ 16 ౹ ఆగస్టు ౹ 2025



నిండా ముంచిన గోస్తనీ

భారీ వర్షాలకు పెనుమంత్ర మండలంలో గోస్తనీ నది, గొంతేరు, భగ్గేశ్వరం మురుగు కాలువలు పొంగి పొర్లడంతో వందలాది ఎకరాలు నీటమునిగాయి. 8లో ▸



ప్రతిభకు ప్రశంసలు

ప్రభుత్వ శాఖల్లో ప్రతిభ చూపిన ఉద్యోగులు, సిబ్బందికి పంద్రాగస్టు వేడుకల్లో ప్రశంసా పత్రాలు అందించారు. 8లో ▸



డివైడర్‌ను ఢీకొట్టి మృతి

డివైడర్‌ను బైక్ ఢీకొట్టిన ప్రమాదంలో యువకుడు దుర్మరణం పాలైన ఘటన ద్వారకాతిరుమల మండలంలో చోటుచేసుకుంది. 8లో ▸

న్యూస్‌రీల్

సమైక్యతకు పాటుపడాలి



గాంధీజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఐజీ అశోక్‌కుమార్

ఏలూరు టౌన్: దేశ సమైక్యత, సమగ్రతకు ప్రతిఒక్కరూ పాటుపడాలని ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ అన్నారు. ఏలూరు రేంజ్ ఐజీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా పోలీసులు కృషి చేయాలని అన్నారు. ఏలూరు ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జేసీ ధాత్రిరెడ్డితో కలిసి జిల్లా ఎస్పీ కేపీ శివకిషోర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవవందనం చేశారు.

తమ్మిలేరుకు వరద ఉధృతి



చిన్నంపేటలో తమ్మిలేరు వంతెన వద్ద వరద

చాట్రాయి: మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు మండలంలోని తమ్మిలేరు రిజర్వాయర్ ప్రాజెక్టుకు భారీగా వరద నీరు చేరుతోంది. మండలంలో గురువారం రాత్రి నుంచి భారీ వర్షం కురవడంతో చెరువులు, కాలువల్లోకి వరద నీరు చేరుతోంది. రేగడి వాగు, నల్ల వాగు, ఉప్పువాగుల్లో వరద పెరుగుతోంది. ప్రస్తుతం 3,400 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టులోకి చేరుతుందని టీఆర్‌పీ ఏఈ కడిమె లాజరుబాబు తెలిపారు.

'స్త్రీ శక్తి' ప్రారంభం



ఉచిత బస్సును ప్రారంభిస్తున్న దృశ్యం

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి ఉద్దేశించిన స్త్రీ శక్తి పథకాన్ని శుక్రవారం ఏలూరు కొత్త బస్టాండులో మంత్రి కొలుసు పార్థసారథి జెండా ఊపి ప్రారంభించారు. కలెక్టర్ వెట్రిసెల్వి, ఎమ్మెల్యేలు బడేటి చంటి, చింతమనేని ప్రభాకర్, కామినేని శ్రీనివాస్, సొంగా రోషన్‌కుమార్, పి. ధర్మరాజు, ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, జిల్లా ప్రజా రవాణా అధికారి షేక్ షబ్నం పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ యువజన విభాగ సంయుక్త కార్యదర్శిగా పెద్దిరెడ్డి



పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్

ద్వారకాతిరుమల: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ద్వారకాతిరుమలకు చెందిన పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్‌ను పార్టీ రాష్ట్ర యువజన విభాగ సంయుక్త కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. జగన్, తనకు పదవి రావడానికి కారణమైన మాజీ మంత్రి తానేటి వనిత, పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షుడు జక్కంపూడి రాజా, పార్టీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణు, పార్టీ మండల అధ్యక్షుడు ప్రతాపనేని వాసుకి పెద్దిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు.

బొచ్చె చేప.. 25 కిలోలు



జంగారెడ్డిగూడెం: జల్లేరు గ్రామంలో ఎర్రకాలువలో చేపల వేటకు వెళ్లిన జాలర్లకు శుక్రవారం 25 కిలోల బొచ్చె చేప వలకు చిక్కింది. దీనిని ఓ వ్యక్తి రూ.5 వేలకు కొనుగోలు చేశాడు.

యథేచ్ఛగా మద్యం అమ్మకాలు

నరసాపురం రూరల్: స్వాతంత్ర్య దినోత్సవం నాడు మొగల్తూరు మండలం పేరుపాలెం నార్త్ గ్రామంలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు సాగాయి. అధికారులకు విషయం తెలిసినా కన్నెత్తి చూడలేదు.

మురిసిన మువ్వన్నెలు

ఏలూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి పార్థసారథి. చిత్రంలో కలెక్టర్ వెట్రిసెల్వి, ఎస్పీ శివకిషోర్ తదితరులు

- అంబరాన్నంటిన సంబరాలు
- పంద్రాగస్టు వేడుకల్లో చిన్నారులు



దేశం రక్షణ సందేశం.. మార్చ్‌ఫాస్ట్ చేస్తున్న పోలీస్ సిబ్బంది



ఆజా.. ఆజా.. హిందూస్థానీ.. దేశభక్తిని రగిల్చేలా..



ఏలూరు (మెట్రో): పంద్రాగస్టు వేడుకలు అంబరాన్ని తాకాయి. దేశభక్తి ఉట్టిపడేలా చిన్నారుల నృత్యాలు కనువిందు చేశాయి. ఏలూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో శుక్రవారం జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కేపీ శివకిషోర్‌తో కలిసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

భళా.. సాంస్కృతిక వేళ

చిన్నారుల దేశభక్తి ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. నూజివీడు త్రివిధ హైస్కూల్, భీమడోలు మండలం పోలసానిపల్లి గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రదర్శనలతో భళా అనిపించారు. గోపన్నపాలెం ఎస్ఎస్ఆర్ ప్రభుత్వ వ్యాయమ ఉపాధ్యాయ శిక్షణా కళాశాల విద్యార్థులు మల్కం ప్రదర్శన మొదటి బహుమతి, నూజివీడుకు చెందిన రైట్స్ సంస్థకు చెందిన బాలికలు రెండో బహుమతి, ఏలూరులోని కస్తూరిబా మున్సిపల్ బాలికల హైస్కూల్‌కు మూడో బహుమతి, కలిదిండి పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు నాల్గో బహుమతి గెలుచుకున్నారు.

ఆకట్టుకున్న స్టాల్స్

వ్యవసాయ, ఉద్యాన, జిల్లా గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ, పశుసంవర్థక, సమీకృత గిరిజనాభివృద్ధి శాఖలు, బీసీ కార్పొరేషన్, పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో స్టాల్స్ ఆకట్టుకున్నాయి. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో 1,935 మహిళా సంఘాలకు చెందిన 8,423 మంది సభ్యులకు స్త్రీనిధి కింద రూ.66.32 కోట్ల బ్యాంక్ లింకేజ్ రుణాలను మంత్రి పార్థసారథి పంపిణీ చేశారు. ఉన్నతి కింద 231 సంఘాలకు చెందిన 368 మంది సభ్యులకు రూ.2.28 కోట్లు అందజేశారు. వ్యవసాయ రైతు సాధికార సంస్థ, ఉద్యాన శాఖ, ఐసీడీఎస్, గ్రామీణాభివృద్ధి స్టాల్స్ మొదటి నాలుగు స్థానాల్లో నిలిచాయి.

శకటాల ప్రదర్శన : వ్యవసాయ, వైద్యారోగ్య శాఖ, గృహనిర్మాణం, అన్న క్యాంటీన్, అగ్నిమాపక శాఖ తదితర శకటాలు ఆకట్టుకున్నాయి. విద్యా శకటానికి ప్రథమ, వ్యవసాయ శాఖ శకటానికి ద్వితీయ, గృహనిర్మాణ శాఖ శకటానికి తృతీయ బహుమతి వచ్చాయి. వేడుకల్లో జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్యేలు బడేటి రాధాకష్ణయ్య, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, జేసీ పి.ధాత్రిరెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

పోలవరం జిల్లాకు గర్వకారణం

రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ఏలూరు జిల్లాలో ఉండటం గర్వకారణమని, పోలవరం ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంతృప్తికరంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుందన్నారు. పేదరికం లేని సమాజం కూటమి ప్రభుత్వ విధానమన్నారు.



మేరా భారత్ మహాన్ అంటూ.. విద్యార్థినుల నృత్య ప్రదర్శన



ఉత్తమ శకటం.. ప్రథమ స్థానంలో నిలిచిన విద్యాశాఖ శకటం



భారతమాతకు జేజేలు అంటూ.. కలిదిండి విద్యార్థుల ప్రదర్శన



యోగా.. భలేగా.. పోలసానిపల్లి గురుకుల విద్యార్థుల యోగా ప్రదర్శన



భళా బాలిక.. గోపన్నపాలెం వ్యాయామ కళాశాల విద్యార్థుల ప్రదర్శన

● గొప్పలకు పోయి తిప్పలు





స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏలూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో శకటాల ప్రదర్శనలో రాజకీయ నాయకుల ప్రాపకం కోసం పోయి అధికారులు అభాసుపాలయ్యారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఎంతో మేలు చేస్తుందని చూపించడానికి ఎద్దులతో కూడిన బండిని తయారుచేశారు. అయితే దీనిని వేదిక వద్దకు తీసుకు వచ్చేసరికి ఓ ఎద్దు బొమ్మ కాలు విరిగిపోయింది. దీంతో బండిని ఎలా ముందుకు తీసుకువెళ్లాలో తెలియక సిబ్బంది అవస్థలు పడ్డారు. చూసిన వారు గొప్పల కోసం వెళితే తిప్పలు ఎదురయ్యాయని నవ్వుకున్నారు.

- సాక్షి ఫొటోగ్రాఫర్/ ఏలూరు

దేశభక్తిని పెంపొందించుకోవాలి



జాతీయ జెండాకు వందనం చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి

ఏలూరు (టూటౌన్): యువత దేశభక్తితో పాటు స్ఫూర్తిని మరింత పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శ్రీదేవి అన్నారు. ఏలూరులోని జిల్లా కోర్టు కార్యాలయంలో శుక్రవారం ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా దేశ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి శ్రీదేవి మాట్లాడుతూ దేశ రక్షణ కోసం సైనికులు నిరంతరం కృషి చేస్తున్నారని, కాని దేశంలో అంతర్గతంగా భద్రత, అభివృద్ధి మరింత మెరుగు పరచాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం ప్రతి ఒక్కరూ నిబద్ధతతో కృషి చేయాలన్నారు. సైనికుల విజయాలతో యువత స్ఫూర్తిని, దేశభక్తిని మరింత పెంపొందించుకోవాలన్నారు. అమరవీరుల త్యాగాలను ప్రతిఒక్కరూ స్మరించుకోవాలన్నారు. ఏడో అదనపు జిల్లా జడ్జి వై.శ్రీనివాసరావు, ఎనిమిదో అదనపు జిల్లా జడ్జి ఐ.శ్రీనివాసమూర్తి, పోక్సో జడ్జి కుమారి కె.వాణిశ్రీ, న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోనె సీతారాం, ప్రభుత్వ న్యాయవాది బీజే రెడ్డి, పీసీ ఏవీ నారాయణ, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

మహనీయుల త్యాగాలు మరువలేం



ఏలూరు టౌన్: ఏలూరు వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో వేడుకల వద్ద జిల్లా అధ్యక్షుడు డీఎన్నార్, ఏలూరు ఇన్‌చార్జి జేపీ



నూజివీడు: నూజివీడు చిన్న గాంధీ బొమ్మ సెంటర్‌లో జాతీయ జెండాను ఎగురవేసిన మాజీ ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు



గణపవరం: గణపవరం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పతాకావిష్కరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

ఏలూరు టౌన్/నూజివీడు/గణపవరం: దేశ స్వాతంత్ర్య సాధన కోసం ఎందరో మహనీయులు ప్రాణత్యాగాలు చేశారని, వారి పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని వైఎస్సార్‌సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు అన్నారు. ఏలూరులోని పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఏలూరు నియోజకవర్గ సమన్వయకర్త మామిళ్లపల్లి జయప్రకాష్, నగర అధ్యక్షుడు గుడిదేశి శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకపెయ్యి సుధీర్‌బాబు, రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శి షేక్ బాజీ, మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమరాడ స్రవంతి, జిల్లా అధికార ప్రతినిధి మున్నల జాన్‌గురునాథ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు నెరుసు చిరంజీవి, మహిళా విభాగం నగర అధ్యక్షురాలు జిజ్జువరపు విజయనిర్మల, వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఘంటా మోహనరావు, మైనార్టీ సెల్ నగర అధ్యక్షుడు రియాజ్ అలీఖాన్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు ఇనపనూరి జగదీష్, కార్పొరేటర్ ఇనపనూరి కేదారేశ్వరి, పైడి భీమేశ్వరరావు, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు పాతినవలస రాజేష్, గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షుడు సముద్రాల దుర్గారావు, ఆర్టీఐ జిల్లా అధ్యక్షుడు స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు. నూజివీడులోని పలు ప్రధాన కూడళ్ల వద్ద మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎందరో మహానుభావుల త్యాగఫలమే స్వాతంత్ర్యమని అన్నారు. గణపవరంలోని పార్టీ కార్యాలయం వద్ద వైఎస్సార్‌సీపీ పీఏసీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దేశ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అమరవీరుల ఆశయ సాధన కోసం కంకణ బద్ధులం కావాలని పిలుపునిచ్చారు.

పంద్రాగస్టు వేడుకల్లో భాగంగా వివిధ శాఖల్లో మెరుగైన ప్రతిభ కనబర్చిన ఉద్యోగులు, సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఏలూరులో శుక్రవారం జరిగిన వేడుకల్లో గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా కలెక్టర్ కే వెట్రిసెల్వి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందించారు.

– ఏలూరు (మెట్రో)

ప్రతిభకు ప్రశంసలు



ఏలూరులో జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి కొలుసు పార్థసారథి, కలెక్టర్ కె.వెట్రిసెల్వి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న డీఆర్వో వి.విశ్వేశ్వరరావు



ఎన్.సూర్య చంద్రరావు(అదనపు ఎస్పీ), షేక్ హబీబ్ బాషా(జిల్లా వ్యవసాయ అధికారి), టీ.గోవిందరాజు (పశుసంవర్ధకశాఖ జేడీ), పీ.సాల్మన్‌రాజు(విద్యుత్ శాఖ ఎస్ఈ), ఎ.శ్రీనివాస్(జిల్లా సహకార అధికారి), ఆర్.విజయరాజు(డీఆర్‌డీఏ పీడీ), కె.వి.సుబ్బారావు(డీడబ్ల్యూఎంఏ పీడీ), కే పంకజ్ కుమార్(ఎస్ఎస్ఏ), ఎ.అవులయ్య(ఎక్సైజ్ అధికారి)



డీ.నీలాద్రి(లీడ్ బ్యాంక్ మేనేజర్), టి.శ్రీనివాస్(అగ్నిమాపక శాఖ), ఎస్.రామ్మోహనరావు(ఉద్యాన శాఖాధికారి), జీ. సత్యనారాయణ(హౌసింగ్ పీడీ), ఎన్ఎస్ కృపావరం(మైనార్టీ సంక్షేమం), కేఎస్ ప్రభాకరరావు(సెట్‌వెల్ సీఈఓ), జీ. శ్రీనివాసరావు(క్రీడాభివృద్ధి అధికారి), ఎన్.జితేంద్రబాబు(నైపుణ్య అభివృద్ధి అధికారి), కె.భాస్కర్(కేఆర్ఆర్‌సీ అధికారి)



ఎన్‌వీ నాంచరయ్య(ఏఓ, కలెక్టరేట్) పీ.రవికుమార్, కే. సుధాకర్, సీహెచ్.శ్రీవాణి, పీ. బాజీ ఖాన్, పీ.స్పందన, కే.శ్రీనివాస వరప్రసాద్, వీర్రాజు సీనియర్ అసిస్టెంట్, వై.గవాస్కర్, రేణుక, వి.విజిత, పావని, దివ్య భవాని, డి.శ్రావణ్‌కుమార్(ఎస్‌డీపీవో), యు.రవిచంద్ర(ఎస్‌డీపీవో)



ఎం.వెంకటేశ్వరరావ(ఎస్‌డీపీవో), కేవీఎస్‌వీ ప్రసాద్(ఎస్‌డీపీవో), బి.చంద్రశేఖర్(ఏఆర్‌డీఎస్పీ), వీ.కోటేశ్వరరావు(సీఐ) సీహెచ్ రాజశేఖర్(సీఐ) టీ.క్రాంతి కుమార్(సీఐ) ఎం. రమేష్‌బాబు(సీఐ), ఎండీ హబీబ్‌బాషా(ఎస్ఐ), ఎం.సుబ్బారావు(ఎస్ఐ) వి.రాంబాబు(ఎస్ఐ) కే.శుభశేకర్(ఎస్ఐ) ఎస్‌కే జబీర్(ఎస్ఐ), పవన్‌కుమార్(ఎస్ఐ) రఘురావు(ఎస్ఐ) ఎం.భాస్కరరావు(ఆర్ఎస్ఐ)



పీ.శ్రీనివాసరావు, టీ.సత్యవేణి, టీ. గంగాభవాని, వీ. సంధ్యకిరణ్, జీ. సుజాత, సయ్యద్ సునైనా, పీ. ఉషాకుమారి, ఆర్.దివ్య, జీ. వెంకటేష్, ఆచార్యులు, వీఎన్‌వీ గంగాధర్, డాక్టర్ పీ.ముస్తాఫాఖాన్, డాక్టర్ కే.కోటేశ్వరరావు, వి.సుకుమార్, టి.గాంధీ



పి.రాధాకృష్ణ, టీ రాజ్‌కుమార్, టి.శ్రీదేవి, పి.పద్మావతి, ఎ.పవన్ కుమార్, బి.రవితేజ, వి.రాజానరేష్, పీ కిషోర్‌కుమార్, ఆర్. గంగాధర్, జే. సురేష్ బాబు, ఎం.రామాంజనేయులు, బీవీడీ ప్రసాద్, నాగభూషణచారి, ఎస్.దీప్తిదేదీప్య, పి.పద్మజ, రు.నరేంద్రకృష్ణ



పి.అరుణజ్యోతి, వి.లక్ష్మి, టి.గంగారత్నం, ఎం.రుత్‌క్రిక్రెట్, కేవీ జాన్సన్, సీహెచ్‌వీ ప్రసన్న, ఎస్‌కే.రమేష్, అబ్దుల్ ఖలీల్, డి.ప్రసాద్ కుమార్, పి.నాగజ్యోతి, వి.పద్మావతి, మోహన్ రవికుమార్, ఎస్.పట్టాభి, కె.కృష్ణారావు, ఎస్ఎస్ రంగనాయకులు, ఎస్.జగదీష్‌బాబు



డి.చంద్రిక అనూష, ఎం.శ్రీనివాసరావు, టీ.రాధాకృష్ణ, సీహెచ్ దుర్గాప్రసాద్, ఎంఎం రేష్మ, పి.సాగర్, వీ.దీప్తి, చుక్కా నిర్మల, ఏవీ రాఘవమ్మ, ఎం.నవతి, ఎం.దుర్గ, కె.గాయత్రి, వి.రవికుమార్(సీఐ) కే.రామకృష్ణ(సీఐ) ఎంవీ సుభాష్(సీఐ) జీ.పవన్‌కుమార్(ఆర్ఐ)

క్లుప్తంగా

ఘర్షణలో వ్యక్తి మృతి



మృతిచెందిన తొమ్మండ్రు ఏసోబు

నూజివీడు: గేదెలు కట్టేయడానికి గుంజ పాతే విషయమై ఇద్దరు ఘర్షణ పడగా అందులో ఒకరు మృతి చెందిన సంఘటన నూజివీడు మండలం జంగంగూడెంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. జంగంగూడెం ఎస్సీ ఏరియాలో తొమ్మండ్రు ఏసోబు(64), ముళ్లపూడి దేవసహాయం(62) కుటుంబాలు పక్కపక్కనే నివసిస్తున్నాయి. ఉదయం 9 గంటల సమయంలో దేవసహాయం స్థలం సరిహద్దులో గుంజను పాతుతుంటే అక్కడ పాతడానికి వీల్లేదంటూ ఏసోబు అడ్డు వెళ్లాడు. దీంతో ఇద్దరి మధ్య తోపులాట జరిగింది. దేవసహాయం భార్య కూడా వచ్చి ఘర్షణకు దిగింది. దేవసహాయం తన చేతిలో ఉన్న గడ్డపలుగును వెనకకు తిప్పి ఏసోబు డొక్కలో పొడవడంతో కింద పడిపోయాడు. ఏసోబు భార్య అక్కడికి వచ్చి తన భర్తను ఇంటిలోకి తీసుకెళ్లి పడుకోబెట్టగా వెంటనే మృతిచెందాడు. రూరల్ ఎస్ఐ జ్యోతిబసు సంఘటనకు సంబంధించిన వివరాలను సేకరించారు. తన భర్తను గడ్డపలుగుతో పొడవడంతో మృతి చెందాడని మృతుడి భార్య ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిండా ముంచిన గోస్తనీ

ముంపు బారిన వరినాట్లు

పెనుమంత్ర: బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పెనుమంత్ర మండలంలోని గోస్తిని, గొంతేరు, భగ్గేశ్వరం మురుగు కాల్వలు పొంగి ప్రవహించడంతో వరి నాట్లు నీట మునిగాయి. గోస్తనీ పరివాహక ప్రాంతంలో నత్తారామేశ్వరంలోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం నీట మునగగా, జుత్తిగలో శ్రీ ఉమా వాసుకి రవి సోమేశ్వర స్వామి ఆలయ ఆవరణలోని శ్రీవల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, శ్రీ కామాక్షి అమ్మవారి ఆలయాల్లోకి వరదనీరు ప్రవేశించింది. గోస్తనీ మురుగు కాలువలో కిక్కిస, గుర్రపు డెక్క పెరిగిపోవడంతో మురుగు నీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడి ఎస్.ఇల్లిందలపర్రు, మల్లిపూడి, జుత్తిగ, నత్తా రామేశ్వరం వెలగలవారి పాలెం, పెనుమంత్ర, మాముడూరు గ్రామాలకు చెందిన సుమారు 1000 ఎకరాల్లోని వరినాట్లు నీట మునిగాయి. గోస్తినిలో చెత్త తొలగింపు కార్యక్రమాన్ని 20 రోజుల క్రితం ప్రారంభించినప్పటికీ నత్తనడకన సాగుతోంది. దీంతో దిగువ భాగంలోని నత్త రామేశ్వరం, జుత్తిగ, వెలగలవారిపాలెం, పెనుమంత్ర, గరువు గ్రామాల మధ్య చెత్త పేరుకుపోయి మురుగునీరు వెళ్లకపోవడంతో పల్లపు ప్రాంతాల్లోని పంట పొలాలు నీటమునిగాయి. వరినాట్లు నీట మునిగడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. చెత్త తొలగింపు పనులను త్వరితగతిన పూర్తిచేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. భగ్గేశ్వరం మురుగు కాలువ కూడా ఆక్రమణకు గురై పూడుకుపోవడంతో ఆలమూరు, వెలగలేరు గ్రామాలకు చెందిన పల్లపు పొలాలు నీట మునిగాయి.



మల్లిపూడిలో నీటమునిగిన వరినాట్లు



ఆలమూరులో నీట మునిగిన వరినాట్లు



నత్తారామేశ్వరంలో ముంపులో శ్రీరామలింగేశ్వర ఆలయం



జుత్తిగ-పెనుమంత్ర మధ్య గోస్తనీలో పేరుకుపోయిన కిక్కిస, గుర్రపు డెక్క

నీటమునిగిన వరిచేలు



నాచుగుంట ఆయకట్టులో రైల్వే ట్రాకును ఆనుకుని మునిగిన పొలాలు

ఉంగుటూరు: ఉంగుటూరు మండలంలో బుధవారం రాత్రి కురిసిన వర్షానికి ఎక్కడికక్కడ నీరు నిలిచిపోయింది. మేజరు మురుగుకోడు, పందికోడు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మీడియం డ్రెయిన్లు రంగారావు కోడు, రాచకోడు, సంతకోడు, లింగం కోడు, ఆస్మాకోడు నిండుగా ప్రవహిస్తున్నాయి. దాంతో వేలాది ఎకరాలు నీటమునిగాయి. వీపీ పురం, కాగుపాడు, కాకర్లమూడి, దొంతవరం, రావులపర్రు, రామన్నగూడెం, కైకరం ఆయకట్టులో పంటపొలాలు నీటమునిగి ఉన్నాయి. పంటచేల నుంచి నీరు కొల్లేరు వైపు ప్రవహిస్తోంది. నారాయణపురం ఆర్‌అండ్‌బీ రోడ్డు, యర్రమళ్ల, వెల్లమిల్లి, ఎ.గోకవరం రోడ్లపై నీరు ప్రవహిస్తోంది. మెట్ట ప్రాంతంలోని 22 మైనర్ ఇరిగేషన్ చెరువులు నిండిపోయాయి. నాచుగుంట పట్టిమ చెరువు, ఉంగుటూరు ఎర్ర చెరువు, వెల్లమిల్ల చెరువు, నల్లమాడు చెరువు, గోపీనాథపట్నం పెద్ద చెరువు నిండి పొంగి పొర్లుతున్నాయి. రెండు రోజుల్లో నీరు లాగితే రైతులు ఊపిరి పీల్చుకుంటారు. లేకుంటే నష్టపోయే పరిస్థితి నెలకొంది.



కాకర్లమూడి ఆయకట్టులో మునిగిన పంట చేలు

కన్నాపురంలో వ్యక్తి ఆత్మహత్య

కొయ్యలగూడెం: ఇచ్చిన బాకీలు వసూలు కాకపోవడంతో మనస్తాపానికి గురైన కన్నాపురం గ్రామానికి చెందిన మజ్జి నరసింహారావు (40) ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కొందరికి నరసింహారావు అప్పు ఇవ్వగా, అవి వసూలు కాకపోవడంతో మనస్తాపంతో ఆత్మహత్యకు యత్నించాడు. గురువారం రాత్రి వాట్సప్‌లో తన కుటుంబ సభ్యులకు ఆత్మహత్య చేసుకుంటున్నానని మెసేజ్ చేశాడు. మృతుడు తండ్రి సత్యనారాయణ, బంధువులు నరసింహారావు కోసం వెతుకుతుండగా గ్రామ శివారులోని ఓ రైతుకు చెందిన బావి వైపు వెళ్ళినట్లు తెలుసుకున్నారు. అక్కడికి వెళ్లేసరికి వారిని చూసిన నరసింహారావు వెంటనే బావిలోకి దూకేశాడు. దీంతో స్థానికుల సాయంతో బయటకు తీసుకొచ్చి హాస్పటల్ కు తీసుకువెళ్లగా.. అప్పటికే మృతి చెందాడని వైద్యులు నిర్ధారించినట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఉంగుటూరు: ఉంగుటూరు మండలం కైకరంలో శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో బైక్‌ను కారు ఢీకొన్న ప్రమాదంలో ఎంఎం.పురం గ్రామానికి చెందిన బూర్ల మహేష్‌కుమార్(35) అక్కడికక్కడే చనిపోయాడు. మహేష్‌కుమార్ బైక్‌పై తణుకు వెళ్తుండగా కైకరం శివారులో వెనుక నుంచి తాడేపల్లిగూడెం వైపు వెళుతున్న కారు బలంగా ఢీకొనడంతో అక్కడకక్కడే మరణించాడు. కారు డ్రైవరు నిర్లక్ష్యంగా నడపడం వల్లే ప్రమాదం జరిగినట్లు తెలిసింది. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు చేబ్రోలు ఎస్సై సూర్యభగవాన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

ఉంగుటూరు: మండలంలోని వెల్లమిల్లిలో పాఠశాల వద్ద జెండా ఆవిష్కరణకు ఉపయోగించిన ఐరన్ పైపు శుక్రవారం సాయంత్రం దించబోతుండగా.. పక్కనే ఉన్న విద్యుత్ వైర్లు మీద పడటంతో షాక్‌కు గురై ఉసురుమర్తి భీమరాజు(49) అక్కడకక్కడే మృతిచెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తాడేపల్లిగూడెం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

యువకుడిని కాపాడిన పోలీసులు



గురువెల్లిరాజును కుటుంబ సభ్యుల చెంతకు చేర్చిన పోలీసులు

భీమడోలు: మనో వైకల్యంతో బాధపడుతూ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఓ యువకుడిని శుక్రవారం సాయంత్రం భీమడోలు పోలీసులు కాపాడారు. పూళ్ల గ్రామానికి చెందిన గురువెల్లి రాజు తాపీ పని చేసేవాడు. ఇటీవల మద్యానికి బానిస కావడంతో తల్లి మందలించింది. దీనితో రాజు చనిపోతానంటూ ఇంటి నుంచి వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు, బంధువులు పోలీస్ టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేసి సమాచారం అందించారు. భీమడోలు ఎస్సై వై.సుధాకర్, ఏఎస్సై వెంకటేశ్వరరావు హుటాహుటిన పూళ్ల వెళ్లి అతని ఆచూకీ కోసం ప్రయత్నించారు. రైల్వే స్టేషన్‌లో ఆత్మహత్యయత్నానికి సిద్ధంగా ఉన్న రాజును వారు పట్టుకున్నారు. అతనికి భోజనం పెట్టించి కౌన్సెలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చారు.

డివైడర్‌ను ఢీకొని యువకుడి మృతి



ఘటనా స్థలంలో జగదీష్ మృతదేహం

ద్వారకాతిరుమల: బైక్‌పై వేగంగా వెళుతున్న యువకుడు ముందు వెళుతున్న టీవీఎస్ మోపెడ్‌ను, ఆ తరువాత డివైడర్‌ను ఢీకొట్టి తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మోపెడ్ నడుపుతున్న వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన ద్వారకాతిరుమల మండలం సూర్యచంద్రరావుపేటలో శుక్రవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. భీమడోలు గ్రామానికి చెందిన మీసాల జగదీష్(25)కు ఏడాది క్రితం వివాహమైంది. జగదీష్, అతని అన్నయ్య ద్వారకాతిరుమలలోని స్వీట్లు తయారు చేసే పని చేస్తున్నారు. ఉదయం పనికి వెళ్లిన జగదీష్ తరువాత కడుపులో నొప్పిగా ఉందని చెప్పి, రూంకి వెళ్లి పడుకున్నాడు. మధ్యాహ్నం ఇంటికి వెళ్లేందుకు భీమడోలు బయల్దేరాడు. ముందు వెళ్తున్న మోపెడ్‌ను తప్పించబోయి డివైడర్‌ను ఢీకొట్టాడు. ఈ క్రమంలో మోపెడ్‌తో సహా దానిపై వెళ్తున్న ఫణి, అతని తాతయ్య రోడ్డుపై పడిపోయారు. తీవ్రంగా గాయపడ్డ జగదీష్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఫణికి తీవ్ర గాయాలుపాలు కాగా, అతని తాతయ్య స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో ఏలూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఘటనా స్థలాన్ని సీఐ యుజే విల్సన్, ఎస్సై టి.సుధీర్ పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

16 మద్యం సీసాల స్వాధీనం

కైకలూరు: స్వాతంత్ర్య దినోత్సవం రోజున మద్యం విక్రయాలు నిషేధం. అయినప్పటికీ బెల్టు దుకాణాల ద్వారా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిని ఎక్సైజ్ ప్రత్యేక బృందం దాడులు చేసి శుక్రవారం పట్టుకుంది. అధికారుల వివరాల ప్రకారం ముదినేపల్లి మండలం కాకరవాడకు చెందిన కాగిత నాగేశ్వరరావు నుంచి 9 క్వార్టర్ బాటిల్స్, మండవల్లి మండలం భైరవపట్నంలో వలపుల చంద్రరావు నుంచి 7 క్వార్టర్ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఆగస్టు 15 సందర్భంగా గురువారం రాత్రి 10 గంటల నుంచి శనివారం ఉదయం 10 గంటల వరకు నియోజకవర్గంలో 22 మద్యం దుకాణాలకు సీజ్ వేశామన్నారు.